بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Friday Sermon Hazrat Khalifatul Masih V, 06.06.2025 (Telugu)**

**సోషల్ మీడియాలో శత్రువులకు సమాధానం చెప్పే బదులు మనం అల్లాహ్ తఆలా ఆస్థానంలో మోకరిల్లినచో, తమ నమాజులను మంచిగా సలిపినచో, అల్లాహ్ తఆలాకు ప్రకోపం కలిగించే వ్యాకులతను తమ సాష్టాంగాలలో సృష్టించుకున్నచో వీరు తమ సమాధానాలతో పొందాలని ఆశిస్తున్న ఫలితాల కంటే మెరుగైన ఫలితాలను మనం ఇంతకంటే వేగంగా పొందవచ్చును.**

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 06.06.2025 వ తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహు ల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా ప్రయోజనం కలుగుతుంది. కావున దీనితో ప్రయోజనం పొందుతున్నారు. కాని దీని వలన కొన్ని సార్లు ఇబ్బంది కలిగించే విషయాలు కూడా సంభవిస్తాయి. దీనినే వినియోగించుకొంటూ ఇటీవలె విరోధులు అహ్మదియ్య జమాఅత్‌నకు వ్యతిరేకంగా పనికిమాలిన మాటలు కూడా మాట్లాడుతుంటారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాంనకు విరుద్ధంగా ఎంతటి అసత్య, విద్వేషపూరిత మాటలు మాట్లాడుతారనగా అహ్మదీయుని హృదయం ముక్కలైతుంది. కొన్నిసార్లు ప్రతిస్పందిస్తు కొందరు అహ్మదీయులు కూడా తప్పుడు విధానంలో సమాధానమిస్తుంటారు. వారు సదుద్దేశం కలిగి ఉన్నను కొన్ని సార్లు వారిచే వెలువడిన మాటల వలన వాటికి తప్పుడు భావాలు జోడించే అవకాశముంటుంది. మన పద్ధతి ఇలా ఉండకూడదు, ఇలాంటి పద్ధతిని ఒక అహ్మదీ అనుసరించకూడదు. తప్పుడు భాష మాట్లాడుట మన పని కాదు లేదా అనుకోకుండానే ఏదో ఒక రకంగా అవమానానికి కారణమయ్యే విధమైన మాటలు మన నోటి నుండి వెలువడకూడదు. ఫలితంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేదా అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింను నవూజుబిల్లాహ్ మనం అవమానిస్తున్నామని వ్యతిరేకులు లబ్ది పొందుతు ఆరోపిస్తారు. వాస్తవానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అనుచరుల గొప్పతనం మన హృదయాలలో ఉన్నదానిలోని కోట్లాది వంతు అవగాహన, జ్ఞానం కూడా వీరికి లేనే లేదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీద మేము సర్వం త్యాగం చేశాము. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా అనగా అల్లాహ్ తఆలా ప్రియమైన, చివరి ప్రవక్త వారే. మన విరోధుల మాటలను చూసినచో వీరి ఆలోచనకతీతంగా, వీరి ఊహకందని విధంగా వారి సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఎంతగానో ప్రశంసించారు, పొగిడినారు.

సారాంశమేమనగా మన హృదయాలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి ఎంత గొప్పగా వున్నదనగా అంత వరకు ఎవరు చేరుకోలేరు. మన హృదయాలలో వారి అనుచరుల (రజి) స్థాయి కూడా అద్భుతంగా ఉన్నది. ఈ విషయాన్ని ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. ఏదేని తరహాలో, పద్ధతిలో తప్పుడు భావం కలిగించే మాటల నుండి ప్రతి అహ్మదీ దూరముండవలెను. ఇలా సమాధానమిచ్చి మేము పెద్ద స్వాభిమానాన్ని వ్యక్తపరచినామని కొందరు అహ్మదీయులు భావిస్తుంటారు. వారిని ప్రశ్నించినచో ఇలాగే సమాధానమిస్తారు. వాస్తవానికి ఈ నామమాత్రపు స్వాభిమానం ఒక మూర్ఖత్వమే. ఏదేని రకంగాను తప్పుడు భావం వెలువడే విధానంగా మాట్లాడే ప్రతి అహ్మదీ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను, జమాఅత్‌ను అపనిందకు గురి చేయువాడగును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

మీరు సహనం పాటించవలెను. సదా ఓర్పును ప్రదర్శించవలెను. ఒక చోట వారు (అ) ఇట్లనిరి. వీరు

నన్ను దూషిస్తారు. కానీ నేను వారి దూషణలను లెక్క చేయను. వారిపై విచారం కూడా వ్యక్తపరచను. ఎందుకనగా వారు ఈ స్థానాన్ని కోల్పోయారు. తమ బలహీనతను, లేమితనాన్ని దాచుకొనుటకు వీరు దూషిస్తారు. వీరు నీచ, పనికిమాలిన ఆయుధాలను వినియోగిస్తున్నారు. ఎందుకనగా వారి దగ్గర ఎలాంటి నిదర్శనం లేదు, ఎలాంటి సమాధానం లేదు. అందుకే వీరు కేవలం దూషిస్తుంటారు. వారు (అ) ఇట్లనిరి. అవిశ్వాస తీర్పులు వెల్లడించారు, బూటకపు వాజ్యాలు మోపారు, అనేక రకాల నిందలు, ఆరోపణలు సంధించారు. తమ శక్తినంత కూడగట్టుకొని నాతో పోరాడి చివరి తీర్పు ఎవరి పక్షాన వెలువడుతుందో చూడండి. మీరు చేయగలిగిన ప్రయత్నం చేసి చూడండి. కానీ నాకు తోడుగా అల్లాహ్ తఆలా ఉన్నాడు. చివరి తీర్పు ఎవరిని బలపరచునో చూడండి. ఇట్లనిరి. నేను వీరి దూషణలను పట్టించుకున్నచో అల్లాహ్ తఆలా నాకు అప్పగించిన అసలు పని మిగిలి పోతుంది. అందుకే నేను వారి దూషణలను పట్టించుకోను. నేను నా సంస్థకు ఉపదేశిస్తున్నదేమనగా వారు వ్యతిరేకుల దూషణలను విని భరించవలెను. ఎట్టి స్థితిలోను దూషణలకు దూషణలతో సమాధానం ఇవ్వకూడదు. ఇలా చేసినచో శుభం కలుగదు. వారు సహనం, ఓర్పును ప్రదర్శించవలెను, తమ సద్గుణాలను చూపవలెను. వివేకం ఉద్రేకం మధ్య తీవ్ర శత్రుత్వం ఉన్నదని నిశ్చయంగా గుర్తుంచుకోవలెను. ఉద్రేకం, కోపం వచ్చినప్పుడు వివేకం నిలువదు. కానీ సహనం పాటిస్తు, మృదుత్వాన్ని ప్రదర్శించిన వ్యక్తికి ఒక కాంతి ప్రసాదించబడుతుంది. తద్వారా అతని వివేకం, ఆలోచన శక్తులలో ఒక నూతన కాంతి ఏర్పడుతుంది. అనంతరం ఆ కాంతితో కాంతి వెలువడుతుంది. కోపం, ఉద్రేక పరిస్థితిలో హృదయం, మెదడు అంధకారాన్ని అలముకుంటాయి. అందుకే అంధకారం నుండి అంధకారమే కలుగుతుంది.

ఈ గుణపాఠాన్ని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. కొందరు నామమాత్రపు ఉలమాల అవతారమెత్తిన ప్రజలు సోషల్ మీడియాలో నామమాత్రపు అహ్మదియేతర ముల్లాల విమర్శలకు సమాధానమివ్వడం ప్రారంభిస్తారు. వారి విమర్శలకు సమాధానాలివ్వడం ప్రారంభిస్తారు. ఇలా చేయకూడదు. సమాధానాలు అన్వేషించ వలసి వచ్చినచో జమాఅత్ లిటరేచర్ పట్ల లోతైన జ్ఞానవంతులను అడిగి తెలుసుకోవలెను. కావున గట్టి నిదర్శనములతో కూడిన సమాధానాలు ఇవ్వవలెను. వారి విమర్శలను నిదర్శనాలతో రద్దు చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం బోధనయే స్వచ్ఛమైన ఇస్లామీ బోధన. దానిని పాటించండి. లేనిచో మీరు జమాఅత్‌లో ఉండి జమాఅత్‌ను అపనిందకు గురి చేసినవారవుతారు. దుష్టుల దుష్టత్వం నుండి అల్లాహ్ తఆలా మనందరిని రక్షించుగాక! అసత్య స్వాభిమానాన్ని ప్రదర్శించే వారికి కూడా సద్బుద్ధి ప్రసాదించుగాక! కొన్ని సార్లు అనవసరంగా కొన్ని పదాలను వాడి అశాంతి, పీడనానికి కారకులైతారు. సోషల్ మీడియాలో వారికి సమాధానం చెప్పే బదులు మనం అల్లాహ్ తఆలా ఆస్థానంలో మోకరిల్లినచో, తమ నమాజులను మంచిగా సలిపినచో, అల్లాహ్ తఆలాకు ప్రకోపం కలిగించే వ్యాకులతను తమ సాష్టాంగాలలో సృష్టించుకున్నచో వీరు తమ సమాధానలతో పొందాలని ఆశిస్తున్న ఫలితాల కంటే మెరుగైన ఫలితాలను మనం ఇంతకంటే త్వరగా పొందవచ్చును. కావున ప్రతి అహ్మదీ ఈ విషయాల నుండి దూరముండవలెను. అహ్మదీయులు ఇలా అన్నారు అలా అన్నారని విమర్శించేందుకు శత్రువులకు అనవసరంగా అవకాశం కల్పించే మాటలను మాట్లాడకూడదు. మన ప్రవర్తనలు ఎంతో ఉత్తమంగా, గొప్పగా ఉండవలెను. సత్ప్రవర్తనలు లేని ప్రజలు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ ప్రతిజ్ఞ హక్కు చెల్లించనే లేదు. కావున మనం మన ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ప్రతి ఒక్కరు తమను తాము పరిశీలించుకోవలెను, తప్పుడు సామాధానాలు ఇచ్చే బదులు దుఆల వైపు శ్రద్ధ చూపవలెను. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక! వ్యతిరేకుల దుష్టత్వాలను వారిపైనే తిరిగి పడవేయుగాక! వాటి నుండి మనందరిని రక్షించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُلِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔